Estd. 1930.

"Zamin Ryot", Nellore.

A National Kisan Weekly.

R. No. M. 3152.

8 పేజీలు అణా:

# జమీన్‌రైతు

సంపుటం 13
సంచిక 29

శుక్రవారము : నెల్లూరు : 17—7—42

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.


## యుద్ధపురాణం ★

రష్యాలో జర్మనులు డాన్‌నదిని దాటారు. వొరొనెజ్ పట్టణ వీధుల్లో హోరాహోరిగా యుద్ధంసాగుతున్నది. ఉత్తర, దక్షిణ సైన్యాల విడగొట్టి కాకసస్ నూనెగనులు ఆక్రమించుకొందామని జర్మన్ సంకల్పం. కాని రష్యా మహా ఘోరంగా ఎదుర్కొని జర్మనీకి అపార నష్టాలు కలిగిస్తున్నది. రష్యాకు విషమ ఘడియలు ఇంకాదాటలేదు- ఈజిప్టు యుద్ధవిశేషాలేమి చెప్పదగ్గవిలేవు- చైనాలో జపాన్ ఆధునిక మారణ యంత్రసాధన రూపేణా కొంత విజయాన్ని సాధిస్తున్నా, చైనీయులు గోరిల్లాయుద్ధరూపేణా జపాన్‌బలాన్ని చిటికగొడుతున్నారు- సింహావలోకనంజేసిన తర్వాతనే ద్వితీయరంగంమాట తలపెడితే మంచిది. ఈజిప్టు యుద్ధాన్నే ద్వితీయరంగం అనుకోగూడదా?

### రష్యాలో:-

ప్రపంచమంతా నేడు రష్యా యుద్ధగమనం మీద దృష్టులు కేంద్రీకరించి చూస్తున్నది. మాస్కో వార్తలు వింటున్నది.

నల్లసముద్రంలో క్రిమియా రేవుపట్టణమైన సెబాస్టపోల్ పడిపోయిన తర్వాత జర్మన్ వేసంగియుద్ధమున్నది సాగించినట్టు కనుపడుతుంది. ఖర్కోవ్‌నుండి తూర్పుగా కుపియాన్‌స్క రైల్వే జంక్షన్‌వరకును, ఖర్కోవుకు ఉత్తరం కురస్కు రైల్వేజంక్షన్ వరకును జర్మన్ పురోగమనం సాగి, కురస్కునుండి తూర్పుగ డాన్‌నది వొడ్డునవుండే వొరొనెజ్ పట్టణంవరకు గూడా దాడిసాగింది. ఆపట్టణవీధుల్లో, డాన్‌నది వద్ద ఇప్పుడు భయంకర సంగ్రామం జరుగుతూ ఉంది. జర్మన్ అపరిమిత నష్టాలుపొంది, విపరీత సైన్యాన్ని చంపుకొని, డాన్‌నదిని అధిగమించింది. డాన్‌నదికి పంతెనుగు డావేవీ కూర్చున్నాడు జర్మన్ సైన్యాధిపతి వాన్ బాక్. ఇక్కడే రష్యా సైన్యాధిపతి టిమోషింకో సేనలు మహా ఘోరంగా పోరాడుతున్నవి. ఎట్లయితేనేం మాస్కో నుండి కాకసస్ ముఖద్వారమగు రాస్టోవుకు పోవు రైల్వేలైన్ను 40 మైళ్లవరకు పట్టుకున్నాడు. దీనితో మాస్కోనుండి రాస్టోవుకు ఇక రైలుగా సప్లయిలు పంపడానికివీల్లేదు. కాకుంటే రాత్రిదిక ప్రాణాయామంచూడిరి తూర్పున వాల్గా నదివొడ్డునవున్న స్టాలిన్‌గ్రాడ్ ద్వారా కాకసస్‌కు శ్రమ', రాస్టావ్‌కు దక్షిణాన ఉన్న క్రాస్నోడర్ రైలుమీదనుండి బహుశా చేరవచ్చు. అందువల్లే కాబోలు స్టాలిన్‌గ్రాడ్ మీద దృష్టినిపెట్టి 'జర్మన్' వ్యూహం డాన్‌నది తూర్పుగ సాగుతున్నట్టుంది. మరొకరంగం డాన్‌నదికి దక్షిణంగావుండే సస్యశ్యామల క్షేత్రాలవంకకు పరుగెత్తుతున్నది. ఈ ప్రాంతమంతా పంటలతో నేడు భూదేవి వికసితవదనార విందయై నవ్వుతున్నదా అన్నట్లుంది.

స్టాలిన్‌గ్రాడ్ దొరికిందంటే మంచి పరిశ్రమ కేంద్రం దొరికిందన్నమాట. డాన్‌నదికి దక్షిణ భాగ కేదారక్షేత్రం దొరికిందంటే కావలసినంత పంట లభ్యమైందన్నమాట. అదేగాక మాస్కోప్రాంతాలనుండి యిక కాకసస్‌కు విడగొట్టినట్లవుతుంది. ఈ వ్యూహంలో జర్మన్‌సైన్యం డాన్‌నదినిదాటి తూర్పు ఆగ్నేయందిక్కు వ్యూహాలు సాగిస్తున్నవి. ఇది ఉత్తరరంగంకథ.

మధ్యలో మరొక రంగం, కుపియాన్‌స్కు దక్షిణంగా లిసిచాన్స్కునుండి ఆగ్నేయంగా రాస్టోవువైపుకు చలనంజాపుతున్నది.

మూడోరంగం:- రాస్టోవుకు సమీపంలో అజోవుసముద్రపు వొడ్డుననున్న టాగన్‌రోగ్ నుండి తూర్పుగా రాస్టోవుమీదకు నడుస్తున్నది.

ఈ మూడురంగాల వైఖరి బట్టిచూస్తే డాన్‌నదివద్ద రైల్వేలైను పట్టుకొని మాస్కోనుండి రస్టావ్‌కు విసహాయ సంపర్కాలు అందకుండా చేసి రాస్టావును నేలమీద రెండుదిక్కులనుండిన్నీ, అజోవ్ సముద్రంద్వారా నౌకాబలంద్వారా మూడో దిక్కునుంచిన్నీ, ముట్టడిసాగించి కాకసస్‌మీదకు పోవడానికి ఉద్దేశించినట్లు కనపడుతుంది.

ఈ జర్మన్ వ్యూహం సాగిందంటే కాకసస్ నూనెగనులు, డొనెట్జ్‌ప్రాంతం బొగ్గు, ఇనుము, డాన్‌నది దక్షిణ ప్రాంత పంటభూములు, పారిశ్రామిక కేంద్రమైన స్టాలిన్‌గ్రాడ్, లభించగలవు. రష్యా ఉత్తర, దక్షిణ, సైన్యాలుగూడా విడబడిపోగలవు. కాని ఇవి ఆకాశ సౌధాలు.

రష్యా భీషణయుద్ధం సాగించడానికి రహస్య సన్నాహాలు చేస్తున్నట్లు ఊహించవచ్చు. మార్షల్ టిమోషెంకో సైన్యం ఈనాడు రష్యాకు 20 లక్షల బిక్కంగా రంగంలోవుంది. దీన్నంతా ఒక్కమాటు డాన్‌నదివద్ద మోటించి జర్మన్ పురోగమనాన్ని అరికట్టి వెనక్కు మళ్లిస్తుందనీ, మాస్కోనుండి మూలంగా జర్మన్ సైన్యాన్ని భీషణంగా తలపెడుతుందనీ వార్తలనుబట్టి తెలుస్తుంది.

ఏమైనా రష్యా యుద్ధంయావత్తుం చాలా క్లిష్ట పరిస్థితుల్లో వున్నదని నమ్మకతప్పదు.

### ఈజిప్టులో:-

ఈరంగంలో గత రెండువారాలుగా చెప్పదగిన విశేషాలేమిలేవు. అలెగ్జాండ్రియాకు 70 మైళ్ల పడమర అల్ అమీన్ వద్దనే పోరాటం సాగుతున్నది. ఉత్తరాన కోస్తా ప్రాంతంలో బ్రిటన్ సైన్యం జర్మనీని 5 మైళ్లు వెనక్కు నెట్టింది. రెండువేలమంది ఇటాలియన్ సైనికులను బందీలుగా పట్టుకున్నది. దక్షిణం ఎడారి ప్రాంతంలో మిత్రమండలి ప్రతిఘటన తక్కువగా వున్నందున జర్మన్ పురోగమనం కొద్దిగా వుంటుంది.

మిత్రమండలికి మధ్యప్రాచ్యాలనుండి, తూర్పు ఆఫ్రికానుండి, కావలసినంత సహాయం చేరింది. అందువల్ల ప్రతిఘటనశక్తి హెచ్చింది. కావున నేటి రెండు మూడు వారాలుగా అల్ అమీన్ దాటి తూర్పు రానీకుండా వున్నది.

శత్రు పక్షానికిగూడ ఇటలీనుండి, క్రీటునుండి గ్రీసునుండి సప్లయిలు రావడానికి దారి ఏర్పడింది. కాని బ్రిటిష్ జలాంతర్గాములు శత్రు సప్లయి నావలను మధ్యధరా సముద్రంలో ముంచుతునే యున్నవి. ఎట్లానుంచినా వారికిగూడ సప్లయిలు చేరుతున్నవి.

మొత్తానికి టోబ్రూక్ పతనానంతరం యిరుపక్షాల నష్టాలను భర్తీ చేసుకొన్నట్లే భావించవచ్చు.

—తరువాయి 8-వ పేజీలో



బ్రిటన్‌లో యీ యుద్ధపు కష్టదినాల్లలో పురుషులు నెంతోశ్రమ, నిపుణతతో చేయాల్సిన పనులన్నీ గూడా స్త్రీలే నిర్వహిస్తూవున్నారు. చూడండి! యుద్ధరంగానికి పంపేముందు ఆ చెక్కపలకలకు తుప్పుపట్టకుండా వుండేట్టు బాగా చమురుపట్టించి పంపుతున్నారు కోమల హస్తాలతో స్త్రీలు.


## నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభ

వెంకటగిరిలో

తే 19—7—42 ది ఆదివారం

అధ్యక్షులు:- శ్రీ ప్రకాశం పంతులుగారు

ప్రారంభకులు:- దండు నారాయణరాజా గారు

కార్యక్రమము.

ఉ॥ 7 గం॥ అధ్యక్షులు వర్గరాలకు వుత్సవము.
8 గం॥ పతాకోత్సవము.
8 గం॥ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం.
10 గం॥ ప్రారంభోపన్యాసము.
సా॥ 2 గం॥ అధ్యక్షోపన్యాసము.
4 గం॥ తీర్మానములు.

క. నారాయణరావు,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

## బొబ్బిలి నాటకం: 26-7-42

నెల్లూరు పురమందిరాన ఆదివారం రాత్రి 9-30 గం॥

వై. వి. రావు, స్థానం, భానుమతి, బి. ఆర్. పంతులు (సంసారనౌక, భక్తకుచేల హీరో) నాగిరెడ్డిరావు, బెంగుళూరు రంగస్వామి, రామదాసయ్యంగారు M. A. L. T., మనుబోలు కోదండరామిరెడ్డి, కాళహస్తి సుబ్బయ్యశాస్త్రినటిస్తారు. టి. వి. యస్. శర్మ గారిచే స్పెషల్ సెట్టింగులు.

రేట్లు: రు 10, 5, 3-8-0, 2-4-0, 1-2-0, 0-12-0, 0-8-0.

టిక్కట్లు దొరకు స్థలము— ప్రభాత్‌ప్రెస్ - నెల్లూరు.

